ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్‌కు ఓటేస్తే మా బతుకులు మళ్లీ చీకట్లోకి వెళ్తాయి

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్‌కు ఓటేస్తే మా బతుకులు మళ్లీ చీకట్లోకి వెళ్తాయి. కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే కరెంటు కష్టాలు మళ్లీ మొదలైతయి. గతంలో కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలను చూసినం. కరెంటు తోతలతో ఒక గంట కూడా బోర్లు నడిచేవి కావు. నీళ్లు లేక పంటలు ఎండిపోయేవి. తెలంగాణ వచ్చినంక మా కరెంటు కష్టాలు దూరమైనయి. 24 గంటల పాటు నిరంతరం కరెంటు ఉంటుంది. దీంతో వానాకాలం పంటలతోపాటు ఏసంగి పంటకూడా ఎలాంటి రందిలేకుండా పండించుకుంటున్నం. పంట కూడా ప్రభుత్వమే కొంటున్నది. రైతులందరం సంతోషంగా ఉన్నాం . ఇప్పుడు ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు చెప్పి రైతులను, ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ కాంగ్రెస్ గెలిచేది లేదు మా బాధలు తీర్చేది లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటలు కరెంటు ఇస్తామంటున్నారు. ఆ మూడు గంటల కరెంట్‌తో ఒక్క ఎకరం కూడా నీళ్లు పరగా పారవు. 10 హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ నాయకుడు రేవంత్ రెడ్డి అంటున్నడు. 10 హెచ్‌పీ మోటార్లు పెడితే మా బోర్లల్ల నీళ్లు ఉంటయా. ఇప్పుడున్న 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటార్లు మాకు చాలు. దినమంతా నీళ్లు పారించుకుంటే మా పొలాలకు మంచి నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ అధి కారంలో ఉన్న ఒక్క రాష్ట్రంలోనైన రైతులకు 24 గంటల కరెంటు ఇస్తలేరు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మా రైతుల బతుకులు మళ్లీ చీకటైతయి. కాంగ్రెస్ అధికారం కోసం చేసే నాటకాలన్నీ రైతులకు అర్థమైనయి. కాంగ్రెస్‌ని నిమ్మితే మళ్లీ మా ఎవుసం మూలన పడుతది. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయేందుకు ఎవరు సిద్ధంగా లేరు. ఇప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే మాకు మంచిగనున్నది. నిరంతరం కరెంటు ఇస్తున్నది. రెండు పంటలు పండించుకొని సంతోషంగా ఉంటున్నం.

- శ్రీనివాస్ రెడ్డి, పెంచికల్‌పేట

❖ మూడు గంటలిస్తే ఎవుసం ఎట్ల జేస్తం..

వాంకిడి, నవంబర్ 23 : మూడు గంటల కరెంట్ ఇస్తే ఎవుసం ఎట్ల జేసం. 60ఏండ్లు కాంగ్రెసోళ్ల ఉన్నప్పుడు ఎంత కరెంట్ ఇచిండ్రు, కరెంట్ నక్కగా ఇస్తే మా బతుకులు గిట్ట ఎండుకు అయ్యేది.కాంగ్రెసోళ్ల వల్ల రైతుల చేతుల్లో పైసలు లేక ఇబ్బంది పడ్డం.సీఎం కేసీఆర్ వచ్చినంకనే గీ పదేండ్ల నుంచి ఎవుసానికి,ఇండ్లకు 24గంటల పాటు కరెంట్ వస్తాంది.ఎవుసం జేసుకుంటూ జెర్ర రైతులు మంచిగైతుం టే,గిప్పుడు కాంగ్రెసోళ్లు కరెంట్ కట్ జేసి గిగంటలు ఇత్తమంటున్నారు.కాంగ్రెస్ గెలిస్తే రైతులకు 24 గంటల కరెంట్ ఇయ్యరు.రైతులు మంచిగా ఉంటే కాంగ్రేస్ నాయకులకు నచ్చదు.అన్ని విధాలుగా మంచిగా సూసే సీఎం కేసీఆర్ సార్ మళ్లీ గెలవాలని దేవుడిని మొక్కు తున్నా.

- నాగోషే రాజయ్య, రైతు, బంజార గ్రామం

మూడు గంటలతో ముప్పుతిప్పలే

కాంగ్రెస్ పాలనలో ప్రత్యక్ష నరకం చూపిస్రు

- కరెంట్ కోసం వేడుకున్నా కనికరించలే.. - 'హస్తం'ను నమ్మి కష్టాలు కొనితెచ్చుకోలేం ..
- 24 గంటల ఉచిత విద్యుత్‌తో రంది లేకుండా ఉన్నం - కాంగ్రెస్‌ను నమ్మమంటున్న రైతులు

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటుకోసం ముప్పుతిప్పలు పడ్డామని, ప్రత్యక్ష నరకం చూపించారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆహార్యాలకు కష్టపడి సాగు చేసిన పంటలు చేతికివచ్చే దశలో ఎండిపోయేవని, కరెంటో రామచంద్రా అని పొలాకులను వేడుకున్నా కనికరించలేదని మండిపడుతున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న 24 గంటల ఉచిత కరెంటుతో రంది లేకుంటా పంటలు తీస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వారు చెబుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటలు కరెంటు సరిపోతుందని, 10 హెచ్‌పీ మోటార్లు వినియోగించుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో రైతులకు మాయమాటలు చెప్పి మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, హస్తం పార్టీ నాయకులను నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం దండుగ అనే పరిస్థితులు ఉండేవని, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాల ఫలితంగా పదేళ్లలో వ్యవసాయం పండుగలా మారిందని కొనియాడుతున్నారు. తిరిగి కరెంటు కష్టాలను కొని తెచ్చుకునే పరిస్థితుల్లో లేమని, తమ అభివృద్ధికోసం అహర్నిలలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి కేసీఆరే మరోసారి అధికారంలో నిలబెడుతామని స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటుతో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నారు.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 23(నమస్తే తెలంగాణ)

❖ కౌలు చట్టంతో కష్టాలే..

కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఎందుకు ఇవ్వాలి. ధరణిని రద్దుచేసి కౌలు చట్టం తెస్తానన్నందుకా.. లేక 3 గంటల కరెంటు ఇస్తామన్నందుకా. కాంగ్రెస్ పాలన వస్తే మళ్లీ రైతులకు కష్టాలు తప్పవు. ఇప్పుడు ఉన్న ధరణితో భూములు బాధలు లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తది. రెవెన్యూ శాఖలో మళ్లీ పటేల్, పట్వారీల దందా మొదలైతది. ఒకరి భూములు మరొకరి పేరుమీద మారిపోతయి. ఇప్పుడు సంతోషంగా పంటలు పండించుకుంటున్న రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టు, పట్వారీల చుట్టూ తిరుగాల్సి వస్తుంది. ఎవరు లంచం ఇస్తే వారికి మాత్రమే కాంగ్రెస్ పాలనలో పనులు అవుతాయి. పైరవీకారులదే రాజ్యం అవుతుంది. రైతులను కష్టాల పాలుచేసే కాంగ్రెస్‌కి ఎందుకు ఓట్లు వేయాలి. గతంలో కాంగ్రెస్ పాలనలో రైతులు పడిన కష్టాలు చాలా. కాంగ్రెస్‌కు ఓటు వేసి మళ్లీ ఆ కష్టాలను తెచ్చుకోవడం మాకు ఇష్టం లేదు. ధరణిని రద్దు చేస్తామన్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతాం. మా భూములకు రక్షణగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలుస్తాం. సీఎం కేసీఆర్ వ్యవసాయం రంగంలో తీసుకువస్తున్న నూతన విధానాలతో మా బతుకులు బాగుపడుతున్నాయి. భవిష్యత్తులో కూడా మా బతుకులు బాగుండాలంటే, రైతులు సంతోషంగా ఉండాలంటే బీఆర్ఎస్సే గెలువాలి. కేసీఆర్ సారిని మూడోసారి సీఎంగా గెలిపించుకుంటాం.

- పూదరి వెంకటేశ్, పెంచికల్‌పేట

❖ మోటర్లకు మీటర్లు పెడుతరటగా..

కాగజ్‌నగర్, నవంబర్ 23: కాంగ్రెసోళ్లు ఏం మాట్లాడుతున్నరో వాళ్లకన్నా తెలుసా.. వాళ్లు అధికారంలోకి వస్తమని కలలు కంటున్నరు. అవన్నీ పగటి కలలే అని పది రోజులుయితే అర్థమైతది. రైతులకు బీఆర్ఎస్ గవర్నమెంటు ఫ్రీగా కరెంటిత్తున్నది. వీళ్లు మోటర్లకు మీటర్లు పెట్టే రకాలు. కాంగ్రెసోళ్లను నమ్మేది లేదు. వాళ్లకు ఓటేసేది లేదు. ఇగ గట్టి బుద్ధి చెప్పతందుకే రైతుందరూ సిద్ధంగున్నరు. ఆరుగాలం కష్టపడిన పంటలను చేతికి వచ్చేవరకు గతంలో నమ్మకం లేకపోయేది. రాత్రింబవళ్లు పంట చేనుల చుట్టూ తిరిగిన కరెంట్ ఉండేది కాదు. మేమంత సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉన్నం. ఆయననే మళ్లీసారి సీఎం కావాలె.

- గొల్ల మొండి, కాగజ్‌నగర్



మూడు గంటలెట్ల సరిపోతది..

కాగజ్‌నగర్, నవంబర్ 23: కాంగ్రెసుపుడు వచ్చిపోయే కరెంటుతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోయేవి. ఖర్చు పెట్టుకొని మోటరు మంచిగా చేయించినా.. ఆలోపే చేను ఎండిపోయేది. అప్పట్ల ఇట్ల ఎంతో అరిగోస పడ్డం. వచ్చి పోయే కరెంటే కోసం రోజంతా బాయికాన్నే ఉండేది. ఏదైనా పనిచేస్కుందామంటే ట్రైం ఉండకపోయేది. తెలంగాణ అచ్చిన తర్వాత ఆ బాధలు పోయినయ్. కేసీఆర్ సారు 24గంటల కరెంట్ ఇచ్చి మా కష్టాలు తీర్చిండు. ఇంత మంచిగుండంగ మూడు గంటల కరెంట్ ఎవరికి అవసరం? ఆ 10 హెచ్‌పీ మోటర్లతో ఎవరికి ఉప యోగం? ఆ పార్టీ వచ్చిది లేదు, నచ్చేది లేదు గానీ ఇప్పుడే ఏదేదో మాట్లాడుతున్నరు. ఎవుసం గురించి తెల్వకుండా ఝూటా మాటలు మాట్లాడే ఇగం చేస్తున్నరు. ఆళ్ల మాటలు ఎవరు నమ్ముతరు? ఎవరు ఓటేస్తరు? మాకు కేసీఆర్‌పై సంపూర్ణ విశ్వాసం ఉన్నది. కరెంటు 24గంటలు ఉంటున్నది. ఎప్పుడు స్టార్ట్ ఒత్తితే అప్పుడు మోటరు నీళ్ల పోత్తున్నది. అవసరం ఉన్నపుడే నీళ్లు పెట్టుకొని వస్తున్నం. ఇంతగా మంచి చేసిన కేసీఆర్‌కు రైతులందరం అండగా ఉంటం. ఈనెల 30న కారు గర్తుకు ఓటేసి గెలిపించుకుంటం.

- పెంగిలి సంపత్, రైతు, కాగజ్‌నగర్

❖ ధిమాక్ ఉన్న నాయకుడు ధరణిని తీసేస్తామనడు...

సిర్పూర్(బీ), నవంబర్ 23 : కాంగ్రెస్ వస్తే ధరణి పోర్టల్ తీసేసి భూమాత పోర్టల్ తీసుకొస్తామంటున్నారు. దిమాక్ ఉన్న ఏ నాయకుడు కూడా ఆ పని చేయడు. ధరణి పోర్టల్‌తో రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ మాటలు చుస్తుంటే ఆ పార్టీకి వ్యవసాయం, రైతుల గురించి అవగాహన ఉన్నట్లు అనిపించడం లేదు. తెలివున్నోళ్లు ఎవరైనా రైతులను మళ్లీ కష్టాల పాలు చేస్తామంటారా..కాంగ్రెస్ నాయకులు ఏ సోయితో మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు . ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక చర్యే...దీనిని తీవ్రంగా ఖండిస్తున్నం. - హీరాజీ చన్నపురే (పాలిగాం)

ధరణి ఎత్తేస్తే పైరవీకారులదే రాజ్యం

పైసలు ముట్టజెప్పనిదే ఫైలు ముందుకు కదలదు..

- పటేల్, పట్వారీ వ్యవస్థలు మళ్లీ పుట్టుకొస్తయ్.. - పట్టా కావాలంటే డబ్బులు ముట్టజెప్పాల్సిందే..
- మళ్లీ పాత పద్ధతిని తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర

కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 23(నమస్తే తెలంగాణ) : ధరణిని బంగాళాతంలో వేస్తామంటున్న కాంగ్రెస్ తీరుపై కర్షకలోకం భగ్గుమంటున్నది. మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు తప్పవంటున్నారు. పాత పద్ధతిని తీసుకొచ్చి దళారీ వ్యవస్థను ప్రోత్సహించేలా కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని రైతులు మండిపడుతున్నారు. పట్టా పాస్‌బుక్‌లో కొలందరుని పేరును చేర్చి, రైతుతో సమానంగా వారికి కూడా హక్కులు కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై భగ్గుమంటున్నారు. ఇలా అన్ని విధాలుగా రైతులకు అండగా ఉన్న ధరణిపై కాంగ్రెస్ నాయకులు తెరలేపడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి రైతుల మధ్య చిచ్చు పెట్టే యత్నాలను తిప్పి కొడతామని ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

❖ బడాబాబుల చేతులోకి భూములు పోతయ్..

వాంకిడి,నవంబర్ 23 : దుక్కి దున్ని, పంట పండించి, టెమట్లోడ్చిన రైతుకే భూమి చిలవ లేదన్నది. అడదడంగా ఉండే తండ్రి, కడుపు నిండా అన్నం పెట్టే తల్లి వంటిది భూమి అంటే. గత కాంగ్రెస్ పాలనలో చెరువు కింద భూములను ఆ నాయకులు దొంగతనంగా వారి పేర్ల ఎక్కించుకుని నష్టపరిహారం తిన్నరు. అప్పుడే ధరణి ఉండే ఉంటే వాళ్ల కథలు నడిచేవి కావు. కేసీఆర్ కూడా రైతుబిడ్డ కాబట్టే ధరణిని తీసుకొచ్చి మా లాంటి పేద రైతులకు భూమిపై భరోసా ఇండేలా చేసిండు. ధరణిని తీసేయాలని కట్టాల కాంగ్రెస్ నాయకుడు, మూలల దొంగ రేవంత్ అంటుండు. వాణ్ణి గాని గెలిపిస్తే కచ్చితంగా మా భూములు బడా బాబుల ఖాతాల్లో చేరుతయ్. ధరణిని తీసేసే నాయకుడి ప్రభుత్వం కంటే రైతులను కంటికి రెప్పలా చూసుకున్న కేసీఆర్ సారు ఉంటేనే మా భూమి మావంటుంది.

- బోయిరే రాము,రైతు,అర్జుగూడ

❖ ధరణి రద్దయితే మళ్లీ దళారులొస్తరు

వాంకిడి, నవంబర్ 23 : ఒక్క రోజులోనే భూమి రిజిస్ట్రేషన్ చేస్తూ రైతులకు దస్తుగా నిలిచిన ధరణిని రద్దు చేస్తే మళ్లీ దళారుల్లో స్తరు. భూ రికార్డుల్లో మళ్లీ పూర్వ వివరాలు పెట్టి ధరణిని రద్దు చేస్తామని చెబుతున్న కాంగ్రెస్‌కు రైతులమీ బుద్ధి చెబుతాం. దీన్ని రద్దు చేస్తే భూమి రిజిస్ట్రేషన్లలో చాలా అవకతవకలు జరుగుతాయి. మళ్లీ అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. గిప్పుడు గా బాధల్లేవ్. రిజిస్ట్రేషన్ కాగానే భూమిని పాస్‌పుస్తకాల్లో ఎక్కిస్తున్నరు. వేలి ముద్ర వేస్తే తప్ప భూ రికార్డులు మారవు. రైతుల మేలు కోసం ఒంత మంచి ధరణి, పోర్టల్‌ను సీఎం కేసీఆర్ తీసుకొస్తే దాన్ని తీస్తమని కాంగ్రెసోళ్లకు,అనడం సరికాదు. పొరపాటున అలా జరిగితే మాకు మళ్లీ ఇబ్బందులు తప్పవు. కాబట్టి రైతులందరూ ఆలోచన చేసి మన కారు గర్తుకు ఓటు వేసి కేసీఆర్ సారీనే గెలిపిస్తాం.

❖ రికార్డులు తారుమారైతయ్..

సిర్పూర్(బీ), నవంబర్ 23 : ఏండ్ల కొద్ది భూమి రికార్డులు సరిగ్గా లేక ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ఆగమైనా.. మమ్మల్ని ఎవరూ పట్టించుకోలే. నాదు అధికారులదే రాజ్యం. వాళ్లు అడిగినంత ఇయ్యాల్సిందే. లేందటే మా పని కాకపోతుండే. ఇప్పుడు ధరణిని కేసీఆర్ తెచ్చి మా బాధలు తీర్చిండు. అదే కాంగ్రెస్ ఇప్పుడు ధరణిని తీస్తాం అంటే ఊరుకునేదోడు ఇక్కడ ఎవ్వడు లేడు. కాంగ్రెస్ గెలి చేంది లేదు..నచ్చేది లేదు. సరికార్డుల్లో గతంలో ఉన్నట్లు పట్టేదారు, అనుభవదారు, మన్యందారు కాలమ్స్ పెడితే మళ్లీ కథ మొదటికే వస్తుంది. మళ్లీ భూ సమస్యలు వస్తాయి. గతంలో పట్టేదారు, అనుభవదారులను ఆనరాగా చేసుకొని వీఆర్వోలు లంచాలు తీసుకోని రికార్డులను తారుమారు చేసేవారు. దీనిపై ఊర్లల్లో ఎప్పుడూ పంచాయితీలు జరిగినే. ఇప్పుడు అలాంటి రోజులు మాకొద్దు. మళ్లీ బీఆర్ఎస్‌కే ఓటు వేసి కేసీఆర్‌నే ముఖ్య మంత్రిని చేసుకుంటం. - భొజియా కోనేకార్ (పాలిగాం)..

❖ ఎత్తివేస్తే మళ్లీ లొల్లులే..

సిర్పూర్(టీ), నవంబర్ 23 : ధరణి పోర్టల్‌ను ఎత్తి వేయాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. అట్లయితే మళ్లీ రైతుల మధ్య చిచ్చు పెట్టినట్టే. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతుల భూములకు రక్షణ లేకుండా పోయింది. ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు రెవెన్యు రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. అట్లాంటి వారికి అధికారులు సహకరించారు. వాళ్లకు అన్ని పనులు జరిగినయి. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పెట్టి ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించారు. వెబ్‌సైట్‌లో నంబర్ కోడితే చాలు, ఎవరి పేరు మీద ఎంత భూమి ఉంది అనే తెలుసుకోవడం చాలా సులువు. కాంగ్రెస్ ధరణిని ఎత్తివేస్తే భారీ మోసం జరుగుతుంది. కౌలు రైతులకు రైతు బంధు అందుతుంది. పోర్టల్‌లో కౌలు దారులు, అనుభవదారులకు స్థానం లభిస్తుంది. మళ్లీ గొడవలు ప్రారంభమవుతాయి. ధరణిని బంగాళాతంలో వేయాలన్న కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతాం. రైతుల కోసం ఎంతో కృషి చేస్తున్న కేసీఆర్ సార్‌నే మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటం.

- వినోద్ చౌదరి (పాలిగాం)..

❖ వాళ్లు వచ్చేవి లేదు.. నచ్చేవి లేదు..

సిర్పూర్(బీ), నవంబర్ 23 : కాంగ్రెస్ మళ్లీ వస్తే రద్దయిన పాత పటేల్, పట్వారీ వ్యవస్థను తెచ్చి కుట్ర చేస్తరు. లంచాలు ఇస్తే రికార్డుల్లో అప్పుడు ఏదంటే అది రాస్తరు. భూమి కోతలతు, పేద్ద మార్పిండ్లు. ఢిశీళ్ల ఎప్పుడూ పంచాయితీలు లోల్లి అయితుండే. రైతులను పట్టించుకోని కాంగ్రెస్ వచ్చే ఎన్నికలో బొంద పెట్టాలె. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అన్ని సక్కగ వేసింది. భూ రికార్డులను భద్రంగా ఉంచేందుకు భరిణిని సీఎం కేసీఆర్ తెచ్చిండు. నిజంగా ఇది మంచి గున్నది. ఇది వరకు ఆర్వోఆర్ చేస్తామని వేలకు వేలు తీసుకునే టోళ్లు. కానీ పని మాత్రం అయ్యేది కాదు. ఆఫీసుల చుట్టూ తిరిగితిరిగి చెప్పులరిగేటివి. ఇప్పుడు ధరణితో ఒకటి రెండ్రుజుల్లో భూమి రిజిస్ట్రేషన్, పేరు మార్పిడి అయితది. కాంగ్రెసోళ్ల అటుల ఇక్కడ సాగవు. వాళ్లు ఇక్కడ వచ్చేది లేదు సచ్చేది లేదు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే గెలువ్తది. - పాండురంగ్ ఎల్లుళే (పాలిగాం)

❖ పట్టాదారు భూములకు భద్రత ఉండదు..

సిర్పూర్(టీ), నవంబర్ 23 : సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ రైతుకు ఎంతో సౌకర్యంగా ఉంది. రైతుకు తెలియకుండా ఆయన భూమి మరోరికి మార్చే అవకాశం లేదు. రైతు అనుమతితో మాత్రమే లేదా తాను అమ్ముకుంటేనే అతని భూములు మరోరికి పేరు ఎక్కుతయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేసి పాత పద్ధతిలో పట్వారీ వ్యవస్థను తెస్తే మళ్లీ మాలాంటి అమాయక రైతులు మోసపోవాల్సి వస్తది. ఒకే భూమిని ఏండ్లుగా సాగు చేసుకోనే కొలు రైతుల్లో ఎవరికైనా వక్రబుద్ధి పుడితే రెవెన్యూ అధికారుల సాయంతో పట్టాదారు కాలంలో తన పేరు ఎక్కించుకోనే ప్రమాదం ఉంది. ధరణిని బంగాళాఖాతంలో వేయాలన్న కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటం. - దిలీప్ కోయిసరే (పాలిగాం)

❖ కాంగ్రెసొద్దు.. మూడు గంటల కరంటొద్దు..

దహెగాం, నవంబర్ 23 : గతంలో ఎవుసం అంటే ఏడుపాచ్చేది. అప్పుడు నీళ్ల లేకుండె. కరంటు లేకుండె. మస్తు తిప్పలు పడ్డం. కరంటు ఎప్పుడొస్తదో.. ఎప్పుడు పోతుండే. అప్పుడంత గోసే వెట్టి, ఇపుడు ఏదో చేస్తమని కాంగ్రెసోళ్లు వస్తున్నరు. వాళ్లు అచ్చేది లేదు.. నచ్చేది లేదు. వచ్చినా చేసేదేమీ మాడా లేదు. అప్పుడు ఏం చేసిండ్లో మాకు తెల్వుదా..? ఇప్పుడేం చేత్తరో మాకు తెల్వుదా..? అట్లిగ ఆగం పట్టించుడు తప్పితే. మోటర్లకు మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్నరని ఇయ్యాలే తెలిసింది. బీజేపీ, కాంగ్రెస్ రైతులపై కుట్రలు చేస్తున్నయని ముందు నుంచి సీఎం కేసీఆర్ చెబుతనే ఉన్నడు. మాకిప్పుడే అర్థమైంది. తప్పిదారి ఓటేస్తే కచ్చితంగా మోటర్లకు మీటర్లు పెట్టి ఉచిత కరెంట్ లేకుండా చేస్తరు. రైతుల కథ మళ్లీ మొదటికే అచ్చినట్టే. అందుకే రైతులందరూ అప్రమత్తంగా ఉండాలె. సాగును బంగారం చేసిన కేసీఆర్‌కు అండగా ఉండాలె. మూడోసారి సీఎంను చేసుకోవాలె. అనవసరంగా ఆగం కావద్దు. - వెంకటరెడ్డి, లగ్గాం

❖ 10 హెచ్‌పీ మోటర్ ఎవ్వలు కొనిస్తరు..

దహెగాం, నవంబర్ 23: తొమ్మిదేండ్ల కింద గింత మంచిగ కరెంటిడుస్తుది. కాంగ్రెసోళ్లు ఇచ్చే మూడుగంటల కరెంటు ఏడ సరిపోతది. కరెంటు 24 గంటలుంటే తీరికున్నప్పుడు కరెంటు పెట్టుకుంటున్నం. ఇప్పుడే కరెంటు మంచిగిస్తున్నరు. మళ్లా రేవంత్ రెడ్డే రైతులను ఏదో తిప్పల పెట్టే ప్లానే చేస్తుండు. ఆయనకు ఎవుసం ఎరుకలేనట్లున్నది. పొలం కాడ మూడు గంటల కరెంటుతోని ఎంత మడి పారుతదో ఆయనకు నూపియ్యాలె. 10 హెచ్‌పీ మోటరు పెట్టుకోమ్మని మాట్లాడుతున్నడు. మరి అందరికీ ఆయన కొనిస్తడేమో నూడాలె. ఇగ వీళ్లోస్తే మోటర్ల కాడ మీటర్లు కూడా పెట్టేటట్టే ఉన్నరు. ఫ్రీ కరెంటు తీసి చార్జీలు వసూలు చేసేటట్టే ఉన్నరు. - అనల రాజబాబు, ఏనెగూడ

❖ కేసీఆర్ దయతోనే వాణిజ్య పంటలు..

దహెగాం, నవంబర్ 23: ఒక ప్పుడు మా తాతలు తండ్రులు తొన్నలు, పెనలు, బచ్చొర్లు లాంటి పంటలు పండించేవి. గిప్పుడు సీఎం కేసీఆర్ సార్ దయవల్ల వాణిజ్య పంటలు పండిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నం. నర్సారు ఇచ్చే 24గంటలకు బోర్ల కింద వరి, మిరప పంట పండిస్తున్నం. కాంగ్రెస్ పాలనలో మా తాతలు తండ్రులు ఎంత ఎవుసం చేసినా అప్పులే మిగిలేవి. కాంగ్రెసోళ్ల మాటలు వింటే మళ్లీ గడే గతి పడుతది. గిప్పుడే కరెంటు గూడ ఎప్పుడు పోతుంటు ఉన్నది. మూడు గంటల కరెంటు ఏ మూలకు మొదలుగాదు. అది రైతులను మోసం చేసేందుకే వ్యవసాయం గురించి తెల్వనోళ్లు అసొంటి మాటలు మాట్లాడుతున్నరు. నాలుగ రోజులైతే ఈ కాంగ్రెసోళ్లు కనవడరు ఇగ. - మారె శేఖర్, ఏనేగూడ

❖ కాంగ్రెస్ కరెంటియ్యదు..

దహెగాం, నవంబర్ 23: మళ్లీ కాంగ్రెస్ సర్కారు వస్తే పంటలు ఎండిపోవడం కాయం. రైతులు మళ్లా ఇబ్బందులు పడక తప్పదు. అధికారం కోసం కాంగ్రెసోళ్లు ఇష్ట మున్నట్లు మాట్లాడుతున్నరు. అదే రైతుల విషయంలో అట్లా మాట్లాడుడు పద్ధతి కాదు. ఇప్పుడున్న సర్కారు ఇస్తున్న 24గంటల కరంటుతో రెండు పంటలు పండించుకొని నాలుగు రూపాలు ఎనుకేసుకోవడంతో పాటు మా పిల్లలకు మంచి చదువులు చెప్పిస్తున్నం. 3 గంటల కరెంటు ఇస్తే రైతులు వ్యవసాయం చేయరు. రేవంత్ రెడ్డి అన్నట్లు 10 హెచ్‌పీ మోటర్లు పెడితే.. ఎకరం పారే లోపే నీళ్లయిపోతయ్. రైతులందరు పెద్ద మోటర్లు వాడితే (ట్రాన్స్) ఫార్మర్లపై భారం పడుతుంది. స్టార్టర్, మోటర్ కాలిపో యే ప్రమాదం ఉంటుంది. ఇది రైతులకు ఆర్థికంగా నష్టం చేస్తుందే తప్ప మేలుచేయదు. - తెలిగి రామన్న, ఒడ్డుగూడ